## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన **నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో** ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

రామసముద్రం, నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, ఒంటిమిట్ట మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి

# అన్నమయ్య

మంగళవారం 15 ఏప్రిల్ 2025 : పేజీలు 8





# రాజంపేటలో అరటిపండు రాజకీయాలు...

-కార్యకర్తల అభిప్రాయాలను కూడా వక్రీకరిస్తున్న వైనం,,

-వాదనలను వివాదాలుగా చిత్రీకరించే యత్నం,,,

-టిడిపి వ్యవహారాల్లో అత్యుత్సాహం చూపిస్తున్న వైసిపి,,,

-టిడిపి పార్టీని భ్రష్టు పట్టించేందుకు కోవర్టుల యత్నం,,,

-అసలైన టిడిపి నాయకులకు పార్టీ బలోపేతమే లక్ష్యం,,,

-ఆటలో అరటి పండుగా వ్యవహరిస్తున్న కోవర్టులు,,,

-తప్పుడు ప్రచారాలపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** శనివారం రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లాలో జరిగిన రాజంపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఘర్షణలు జరిగాయని, వర్గాలు దాడులకు సిద్ధపడ్డాయని, వాదోపవాదాలు జరిగాయని జోరుగా ప్రచారాలు చేశారు. మరి ఇందులో ఎంత నిజం ఉందో అక్కడ ఉన్నవారికి మాత్రమే తెలుసు. పార్టీ అధిష్టానం నుండి సమన్వయ కమిటీలో పాల్గొనవలసిన వారి పేర్లు ఉన్నవారు మాత్రమే కార్యక్రమంలోకి అనుమతి స్తామని అధికారులు చెప్పడం, కొందరు నాయకులు ఈ విషయాన్ని అధికారుల వద్ద వాదించడం నిజమే. కానీవారు ఎక్కడ తమసమస్యలను ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, రాజంపేటలో పార్టీలో విభేదాలు లేకుండా ఒక్కతాటిపైకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే రాజంపేటలో పరిస్థితి సరిగా లేదని ఇదే విషయాన్ని ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు మాత్రమే అసలైన టిడిపి నాయకులు తమకు కార్యక్రమంలో అవకాశం ఇవ్వాలని అధికారులతో వాదించారు. ఇది కేవలం వాదనే అయినా ఇదే అదనుగా టిడిపిని భ్రష్టు పట్టించేందుకు, ఇక్కడ ఏదో జరిగిపోయినట్లు వర్గ పోరు, ఒకరిపై ఒకరు దాడులు అంటూ ప్రచారాలు మొదలు పెట్టడం చూస్తుంటే మరి రాజంపేటలో టిడిపి బలోపేతం కావడం కొందరు కోవర్ట్ నాయకులకు ఇష్టంలేదని స్పష్టమవుతుంది. ఎందుకంటే తమకు అవకాశం కల్పించాలన్న తెలుగు తమ్ముళ్ల ఆవేదనను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి రాజంపేట పరిస్థితిపై ఆందోళన

మిగతా 2లో

ఏదైనా తప్పు జరిగితే ఆ తప్పును ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది. మరి వివాదమే లేని చోట వాదనలను, వివాదాలు చూపిస్తూ తెలుగుదేశం పార్టీని భ్రష్టు పట్టించేందుకు కొందరు కోవర్టులు, వైసీపీతో కుమ్మక్కయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు సాక్ష్యం శనివారం నాడు రాజంపేటలో జరిగిన టిడిపి సమన్వయ కమిటీ సమావేశం. ఈ సమావేశంలో జరగని విషయాలను కూడా జరిగినట్లు కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడం, అందుకు కొంతమంది టిడిపి కోవర్టులు సహకరించడంతో జరగనిది జరిగినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం తీవ్రంగా చేశారు. మరి ఈ ఆటలో అరటిపండు ఎవరో ప్రజలకు కూడా స్పష్టంగా అర్థం అవుతుంది.




## భారత రాజ్యాంగ రూపకర్త అందుకో మా జోహార్లు

-ఘనంగా బాబా సాహెబ్ కు ఘన నివాళులు

-రాజంపేటలో భారతరత్నకు ఘన నివాళులర్పించిన చమర్తి జగన్మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ ప్రతి నాయకుడు ముందుకు వెళ్లాలని రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజంపేటలోని బైపాస్ ఎన్టీఆర్ సర్కిల్, ఆర్అండ్‌బి బంగ్లా

మిగతా 2లో





స్కార్పియో,బస్సు, పోలీసు వాహనం ఢీ

## కడప- చెన్నై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

-స్కార్పియో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి, ఒకరి పరిస్థితి.

-మృతులు నంద్యాల వాసులుగా పోలీసులు గుర్తింపు.

2

-పోలీసు వాహనంలో ప్రయాణిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ కు గాయాలు

-మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలింపు.

## జై శ్రీరామ్,,, అందరి బంధువుతో అందరికి మంచి జరగాలి

-సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు హాజరైన చమర్తి.

-కొలిమి వీధి, శవనవారిపల్లి లో కోదండ రాముని కల్యాణ వేడుక,,,

**రాజంపేట,మేజర్ న్యూస్:** అందరి బంధువు శ్రీ కోదండ రాముని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సోమవారం రాజంపేట లోని పలు గ్రామాలలో నిర్వహించిన శ్రీ రాముని కల్యాణ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా శవనవారి పల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరైన చమర్తి జగన్మోహన్ రాజుకు భారీగా ఘనస్వాగతం పలకడం జరిగినది. అనంతరం సీతారాముల ఆశీర్వాదం తీసుకొని ఆలయ పూజారి మరియు తెలుగు తమ్ముళ్లు

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
మంగళవారం
15 ఏప్రిల్ 2025



## భారత రాజ్యాంగ రూపకర్త అందుకో మా జోహార్లు




**(మొదటి పేజీ తరువాయి)**వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఉన్నతమైనదిగా ఉన్నది అంటే అది బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి అని, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేలా, భారతదేశాన్ని ముందుకు నడిపించేలా భవిష్యత్తును ముందుగానే ఆలోచించి భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన ఆర్థికవేత్త అంబేద్కర్ అని, అందుకే నేటి యువత, రాజకీయ నాయకులు , ఆర్థికవేత్తలు కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నారని, అంత గొప్ప నేత భారతదేశంలో జన్మించి, మన మధ్య లేకపోయినా ఆయన రచించిన రాజ్యాంగాన్ని అమలు చేస్తూ మనం ముందుకు వెళ్తున్నామంటే అది మన అదృష్టమని, కావున ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు కదలాలని చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అనుబంధ ఎస్సీ సంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## కడప- చెన్నై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కడప చెన్నై ప్రధాన రహదారి పై ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. రాజంపేట వైపు నుంచి కడపకు వెళ్తున్న స్కార్పియో వాహనం కడప వైపు నుంచి తిరుపతి కి వెళ్తున్న వాహనాన్ని ఢీ కొని అనంతరం పోలీస్ రక్షక్ వాహనాన్ని కూడా ఢీ కొంది. ఈ ప్రమాదంలో స్కార్పియో లో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీస్ రక్షక వాహనంలోని హెడ్ కానిస్టేబుల్ ఒకరు కూడా ఈ దుర్ఘటనలో గాయపడ్డారు. మృతులు నంద్యాల హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఒంటిమిట్ట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కడప రిమ్స్ కు తరలిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలిస్తున్నారు. ఒంటిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఊటుకూరు బలిజి వీధిలో సీతారాముల కళ్యాణం మహోత్సవం



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామ బలిజ వీధిలోని



సీతారాముల దేవాలయంలో సోమవారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఊటుకూరు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయంలో పూజలు నిర్వహించి 9.30 నుండి 10.30 గంటల మధ్య సీతారాముల కళ్యాణ క్రితవు నిర్వహించి రామయ్య చేతమ్మ మెడలో మాంగళ్యధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తదనంతరం సాయంత్రం సీతారాముల కు గ్రామంలోని అన్ని వీధులలో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఊరేగింపు వెంబడి గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి సీతారాములకు కాయ కర్పూరం సమర్పించి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.





## అందరి బంధువుతో అందరికి మంచి జరగాలి



**(మొదటి పేజీ తరువాయి)**గ్రామస్తులు చమర్తిని దృశ్యాలువా కప్పి భారీ గజమాలతో సన్మానించడం జరిగినది. అనంతరం రాజంపేట టౌన్ కొలిమి వీధి 19వ వార్డు నందు సీతారాముల కల్యాణ మహోత్సవమునకు హాజరైన చమర్తికి ఆలయ కమిటీ తెలుగు తమ్ముళ్లు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు చేయించడం జరిగినది. అనంతరం ఆలయ కమిటీ చమర్తిని దుశ్యాలువ కప్పి పూలమాలవేసి సన్మానించడం జరిగినది. అక్కడే ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## అకాల వర్షానికి నేలకొరిగిన మామిడి తోటలు విద్యుత్ స్తంభాలు, గృహాలు

### -తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులు






**రామాపురం మేజర్ న్యూస్:** సోమవారం మధ్యాహ్నం కురిసిన రకాల వర్షానికి మండలంలోని రాచ పల్లి నల్లగుట్ట పల్లి గ్రామాలలో ఇళ్ల పైన పై కప్పులు మామిడి తోటలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అనుకోకుండా గాలివాన రావడంతో రాచపల్లిలోని గొల్లపల్లిలోని సుబ్బయ్య అశోక లకు సంబంధించిన ఇండ్ల పైన పైకప్పులు గాలికి ఎగిరిపోగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. నల్లగుట్ట పల్లి గ్రామంలో రామాపురం జడ్పీటిసి మాసన వెంకటరమణ మరో రైతులకు సంబంధించి మామిడి తోటలో నేలకొరిగి చేతికి వచ్చిన మామిడికాయలు నేల రాలిపోయాయి దీంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు తగు న్యాయం చేయాలని వారు కోరారు.

## రాజంపేటలో అరటి పండు రాజకీయాలు

**(మొదటి పేజీ తరువాయి)**చెందుతున్న టిడిపి కార్యకర్తల మనో భావాలను వ్యక్తం చేయాలని అడిగారు తప్ప ఎవ్వరు ఎవరిపై ఎటువంటి దాడులకు దిగలేదనేది స్పష్టంగా అర్థమవుతుంది. మరి ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్న వారిని ఏమనాలో అర్థం కాని పరిస్థితి ఇలా ఉందని, అసలు తెలుగుదేశం పార్టీలో ఉంటూ కొందరు వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారనే ఆరోపణలు తెలుగు తమ్ముళ్ల నుండే వినిపిస్తున్నాయి.

**టిడిపి విషయంలో వైసిపి కార్యకర్తల అత్యుత్సాహం,,,**

టిడిపి సమన్వయ కమిటీ సమావేశం విషయంలో కార్యకర్తలు అధికారులతో చేసిన వాదనలను కూడా కొందరు వైసిపి నాయకులు, అనుచరులు అత్యుత్సాహం ప్రదర్శించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి, ఇరు వర్గాల దాడులు, పరస్పర తోపులాట, భారీగా వాదోపవాదాలు అంటూ టిడిపి విషయంలో వైసిపి జోక్యం చూస్తుంటే రాజంపేటలో అసలైన తెలుగు తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా ఏదైనా సంఘటన జరిగితే తప్పులేదు కానీ అసలు తమ ఆవేదనను వ్యక్తపరిచి, తమ బాధ తెలియజేసేందుకు అవకాశం ఇవ్వాలని తాము అధికారుల దగ్గర వాదించిన విషయాన్ని కూడా తెలుగుదేశం పార్టీని అప్రతిష్ట పాలు చేసి, పార్టీలో వర్గ విభేదాలను పెంచి పోషించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై తప్పనిసరిగా కఠిన చర్యలు తప్పవని, అలాంటి వారికి సహకరిస్తున్న టిడిపిలోని కోవర్ట్ లకు కూడా అతి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు.

**వాదన ఎందుకు జరిగిందంటే?**

సమన్వయ కమిటీ సమావేశానికి అధిష్టానం ఆదేశాలతో కొంతమంది కి మాత్రమే అనుమతి ఉందని అధికారులు చెప్పడం, తమకెందుకు అవకాశం లేదని కొందరు వాదించడం సమన్వయ కమిటీ సమావేశం ప్రాంగణంలో జరగడం నిజమే. అయితే సమన్వయ కమిటీ సమావేశంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, రాష్ట్రస్థాయి పార్లమెంటు స్థాయి నాయకులకు అవకాశం కల్పించారు. మొదట ఈ విషయం తెలియక కొంతమంది తెలుగు తమ్ముళ్లు వాదించిన తర్వాత అధిష్టానం నుండే ఆదేశాలు వచ్చాయని తెలిసి సమావేశం ముగిసిన తర్వాత అయినా ఇన్చార్జి మినిస్టర్ తో మాట్లాడే అవకాశం దక్కుతుందని వేచి ఉండి మరి తమ అభిప్రాయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మరి ఎక్కడ దాడులు జరిగాయి, ఎవరి వర్గాలు ఎవరిని బెదిరించాయో, అసలు ఎవరి వర్గం ఎవరితో మాట్లాడిందో, అసలు ఎవరు ఎవరి తో వాదించారో ఆటలో అరటిపండు నాయకులకు, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న కొందరు అత్యుత్సాహపరులకు మాత్రమే తెలియాలి. మొత్తానికి సమన్వయ కమిటీ సమావేశంలో అనేకమంది తెలుగు తమ్ముళ్లు తమ ఆవేదనతో పాటు రాజంపేట పరిస్థితిని త్వరగా చక్కదిద్దాలని కోరడం పట్ల పలువురు తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రాజంపేటలో వర్గాలు లేవు అంతా టిడిపి వర్గమే,,,**

రాజంపేట టిడిపిలో వర్గాలు లేవని, అంతా టిడిపి వర్గమేనని, తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారంలో ఉన్నప్పుడు కూడా నిజమైన కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనతోనే అతి త్వరలో రాజంపేట సమస్యకు పరిష్కారం చూపాలని మాత్రమే ఇన్చార్జి మంత్రిని కోరామని, నేటికీ రాజంపేట టిడిపిలో కార్యకర్తలకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశామని అంతేగాని తెలుగుదేశం పార్టీ నష్టపోయే చర్యలకు గాని, ప్రతిపక్ష పార్టీలకు దాసోహం అయ్యే వ్యక్తిత్వాలు కానీ తెలుగు తమ్ముళ్లకు లేవని, పార్టీ పుట్టినప్పటి నుండి నేటి వరకు ఎన్ని కష్టాలు నష్టాలు ఎదురైనా పసుపు జెండా అనే పట్టుకుంటున్నామని, అతి త్వరలోనే రాజంపేటలో అధిష్టానం ఎవరికి పగ్గాలు అప్పగించిన కలిసికట్టుగా పనిచేసే టిడిపి జెండాను రెపరెపలాడించడమే లక్ష్యమని అసలైన తెలుగు తమ్ముళ్లు తెలియజేస్తున్నారు. మరి టిడిపి విషయంలో జరిగిన చిన్న విషయాన్ని అనేక విధాలుగా జోక్యం చేసుకొని ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులకు తోడు, టిడిపిలో ఉంటూ వైసీపీకి సహకరించిన కరివేపాకు నాయకులకు అతి త్వరలోనే బుద్ధి చెబుతామని, అలాగే టిడిపిని భ్రష్టు పట్టించేలా కార్యకర్తల మనోభావాలను, వారి ఆవేదనను సొమ్ము చేసుకునేలా వ్యవహరిస్తున్న ఆటలో అరటిపండు నాయకులకు మాత్రం తగిన శాస్తి తప్పదని పలువురు తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి తమ ఆవేదనను తెలియజేయాలనుకున్న తెలుగు తమ్ముళ్ల వాదనలను వివాదాలుగా మార్చి రాక్షసానందం పొందుతున్న వారిపై పై చేయి సాధించాలంటే రాజంపేట నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లందరూ ఒక్కతాటి పైకి రావాల్సిన అవసరం ఎంతో ఉంది.

# అంబేద్కర్ రాజ్యాంగం భారత్‌లో ఉందాలి?




- రక్షకబటుల నిలయమా లేదా తెలుగుదేశం కార్యకర్తలను రక్షించు నిలయమా? - చట్టానికి సంకెళ్లు వేసి పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వంలో బీసీలపై దాడులు ఎదిరిస్తే జైలు పాలు - రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయభాస్కర్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు ఎస్కార్ట్ గా ఉన్న 11 మంది పోలీసులపై సస్పెన్షన్ వేటు పడింది పోలీసుల అదుపులో ఉన్న చేబ్రోల్ కిరణ్ పై మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ దాడికి ప్రయత్నించాడని ఆయనపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోలేదని నిధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని రాష్ట్ర వైయస్సార్సీపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం నాడు రాయచోటి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులపై సస్పెన్షన్ వేటు వేయడం దారుణమని అన్నారు గుంటూరు జిల్లా అరండల్ పేట, పట్టాభిపురం, నగరంపాలెం పిఎస్ పరిధిలో ఉన్న పోలీసులను ఒక్క సీఐ ఇద్దరు ఎస్ఐలను ఇద్దరు ఏఎస్ఐ ను ఆరుగురు కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయడం దారుణమని, మాజీ ఎంపీ గోరంట్ల మాధవపై కేసు కట్టి సెంట్రల్ జైలుకు పంపడం ఎంత దారుణమని, వైఎస్ భారతమ్మ పై అనుచిత వాఖ్యలు చేసిన వారిని శిక్షించాల్సిందిపోయి గోరంట్ల మాధవ్ పై కూడా కేసు కట్టి జైలుకు పంపడం హేయమైన చర్య కాదా అంటూ ప్రశ్నించారు. ఇంతకు ముందు కూడా కడపలో ఎస్పీ విష్ణువర్ధన్ రాజు న్యాయబద్ధంగా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పినట్టు చేయలేదని ఒక ఎస్పీని సస్పెండ్ చేయడం ఎంత మటుకు న్యాయము కూటమి ప్రభుత్వానికే తేలియాలన్నారు. తెలుగుదేశం పార్టీకి ఎస్సై సుధాకర్ యాదవ్ లాగా వ్యవహరించే వాళు ్ళ కావాలన్నారు. తిరుమల వైకుంఠ ఏకాదశి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం టికెట్ల కోసం భక్తులను తొక్కిస్తాలాటలో ఎనిమిది మందిని చంపితే ఇంతవరకు ఎటువంటి చర్యలేదని విమర్శించారు. నిన్న గోశాలలో గోవులు చనిపోతే దానిపైన ఎటువంటి చర్య లేదని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నైజం మొదటి నుంచి అలాంటిదేనన్నారు. హైదరాబాదులో రైతులు దీక్షలు చేస్తుంటే గుర్రాలతో తొక్కించి లబ్బర్ బుల్లెట్ కాల్చి నలుగురి రైతులను చంపేశారు. గోదావరి పుష్కరాల్లో 36 మందిని తొక్కిస్తాలాట జరిపి చంపేశారు, తెలుగుదేశం పార్టీ మీటింగులు ఇరుకు సందుల్లో పెట్టి 8 మందిని తొక్కి చంపించాడని, చంద్రబాబు నాయుడుకు మొదటి నుంచి పేదల ప్రాణాలు అంటే లెక్కలేదని వివరించారు. తిరుమల కల్తీ లడ్డు పై కూడా ఇంతవరకు ఎటువంటి చర్య లేదు ఈఘటనల అన్నిటి పైన ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదని, అదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగి ఉంటే జగన్ క్రిస్టియన్ కాబట్టి హిందువులను గోవులను చంపేశారు అని గగ్గోలు పెట్టేవాళ్ళనే చెప్పారు. ఈరోజు బిజెపి పార్టీ నాయకులు అయిన పవన్ కళ్యాణ్ అయిన ఏ ఒక్కరు కూడా నోరు మెదపడం లేదని, కారణం వాళ్ళు కూటమిగా చేస్తున్న ఘోరాలు కాబట్టి తెలుగుదేశం పార్టీ వచ్చినప్పటి నుంచి. మహిళల మీద దాడులు ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, మట్టి మాఫియా, ఇప్పుడు కొత్తగా బందిపోట్లు దొంగలు తయారయ్యారన్నారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప రమేష్ కుమార్ రెడ్డి రోడ్లు వేయడానికి స్టాక్ పాయింట్ నిలువ ఉంచుకున్న కంకరను కొందరు దుండగులు టిప్పర్లు ట్రాక్టర్లు జెసిబి పెట్టి లోడింగ్ చేసి దొంగగా తరలించడం జరిగిందన్నారు. దానిపైన పోలీసులకు ఫిర్యాదు చేస్తూ అక్కడున్న టిప్పర్ ని జెసిబిని పోలీసులు అప్పజెప్పి బయటకు వెళ్లిన వెంటనే జెసిబిని టిప్పర్లను పంపేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో పోలీసులు న్యాయబద్ధంగా వ్యవహరిస్తే సస్పెండ్లు చేస్తారని, అదే తెలుగుదేశం పార్టీకి తొత్తుల వ్యవహరిస్తే శభాష్ పోలీస్ అంటారని ఇది ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పరిపాలన అని ఎద్దేవా చేశారు. రాయచోటిలో శివాలయం గుడి దగ్గర కొందరు అల్లరి ముకలు కొట్టుకోగా వారిని పోలీస్ స్టేషన్ లో నాలుగు రోజులు ఉంచుకొని వారిని కొట్టి రాయచోటిలో ఊరు మొత్తం తిప్పారని, మరి కేసు కట్టి జైలుకు పంపారని, అదే లూటీలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ బందిపోట్లను రౌడీలకు, దొంగలకు మాత్రం రెడ్ కార్పొరేట్ పరచి పంపిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీకి రక్షకబటులుగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. నిజాయితీగా వ్యవహరిస్తే అదే పోలీసులను సస్పెండ్ చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు మీటింగుల్లో మైకు పట్టుకొని తెలుగుదేశం ప్రభుత్వంలో చట్టము న్యాయము ధర్మము అని డైలాగులు చెబుతారని, అదే పోలీసులు, రెవెన్యూ వారు తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పినట్టు వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పోలీస్ స్టేషన్‌లో రక్షకబటుల నిలయాల లేక తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు రక్షణ కల్పించే నిలయాల అని ప్రజలకు సమాధానం చెప్పాల న్నారు. ఆరోజు కూటమి మాటలు నమ్మి తెలుగుదేశం పార్టీకి ఓటేసినందుకు ఈరోజు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మట్టిని, ఇసుకను, భూములను, దోచేస్తూ న్నారని ఆరోపించారు. ఇప్పుడు కొత్తగా ఎక్కడన్న నిల్వఉంచుకున్నకంకర ను దోచేయడం మొదలుపెట్టారని, భవిష్యత్తులో బ్యాంకులను లూటీ చేసిన కూడా ఆశ్చర్యపో నవసరం లేదని ఎద్దేవా చేశారు. బ్యాంకును లూటీ చేసినా కూడా తెలుగుదేశం కార్యకర్తలకు పోలీసులు అండదం డలు ఉంటాయి కాబట్టి వారిపైన ఎటువంటి కేసు ఉండదన్నారు. బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్రమంతా అబద్ధాలు చెబుతూ తిరిగిన ఆనాడు చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వం రాగానే రాయచోటిలో వందాడి వెంకటేశ్వర్లు ఇంటిపై దాడి, భోజనపు రామ్మోహన ఒక ఆర్టీసీ చిన్న ఉద్యోగి ఇంటిపై దాడి చేసి ఇంటిలోని ఫర్నిచర్ ని టీవీని పగలగొట్టే ఇంటి ముందరన్న బైక్కు నిప్పు అంటిం చారన్నారు. లక్కిరెడ్డిపల్లి మాజీ ఎంపీపీ అంపాబత్తిన రెడ్డయ్య తను భార్య ప్రజెంటు జెడ్పిటిసి వారి ఇంటి మీద దాడి చేసి ఇంట్లో ఉన్న ఫర్నిచర్‌మొత్తాన్నిపగలగొట్టిమహిళలపైఅసభ్య పదజాలం తో దూషిస్తు ఇంటి ముందున్న బైకును తగలబెడితే ఇంతవరకు నిందితులను అరెస్టు చేసిన పాపాన పోలేదని వివరించారు. మరి అదే టిడిపి కార్యకర్తలు లూటీలు చేస్తే వారికి కాపు కాస్తారని, ఎవరైనా చిన్న పిల్లలు ఎక్కడైనా కొట్టుకుంటే వాళ్లని మాత్రం బేడీలు వేసి ఊరంతా తిప్పుతారని ఎద్దేవా చేశారు. అదే పోలీసులు తెలుగుదేశం కార్య కర్తలు లూటీ చేస్తే వారికి రక్షణగా నిలబడతా రన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం ఇదేనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన చట్టం ఆయన వర్ధంతి సందర్భంగా ఈరోజు ప్రజలకు వివరించడం జరుగుతున్నది ఇకనైనా పోలీస్ వ్యవస్థకి స్వేచ్ఛనిచ్చి వారి ఉద్యోగాలను వారిని చేసుకొని ఇవ్వాలని తెలుగుదేశం ప్రభుత్వాన్ని కూటమి నాయకులను అడుగుతున్నాను చట్టానికి కూడా సంకెళ్లు వేసి పరిపాలన సాగిస్తున్నది కూటమి ప్రభుత్వమన్నారు. ఆరోజు జగన్మోహన్ రెడ్డి గారు ఏడాదిలోపే నవరత్నాలు 99 శాతం కంప్లీట్ చేస్తే ఈరోజు 11 నెలలు గడిచి పోయిన తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన గాని ఒక పథకము వర్తించిన పాపాన గాని పోలేదు కక్ష రాజకీయాలు పక్కనపెట్టి ప్రజలకు సేవ చేస్తే బాగుంటుందని కోరుకోవడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్. రాయచోటి నియోజకవర్గ టెడ్ యూనియన్ అధ్యక్షులు రాయచోటి అశోక్ పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** సమాజంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిదాయకమని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జున కొనియాడారు. సోమవారం అంబేద్కర్ 135వ జయంతి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాస్ రోడ్లో నిలువెత్తు అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా, డప్పుల వాయిద్యాలతో తంబళ్లపల్లె మారు మ్రోగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంచిపెట్టారు కార్యక్రమంలో పురుషోత్తం, వీరంజినేయులు, నరసింహులు, సాంబశివ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు గోపిదిన్నె మల్లికార్జున, జగదీష్, మారప్ప, లక్ష్మయ్య, బొజ్జప్ప, వెంకటప్ప, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బిజెపి అధ్యక్షుడు రమణ, శంకర్ రెడ్డి, సిద్ధమ్మ,కొటాల శివకుమార్, సోమశేఖర్, నరసింహులు, కాలా నారాయణ, జైపాల్ నాయుడు, వీరభద్ర, మధు, టైలర్ రెడ్డప్ప, జయరాం రెడ్డి, కొటాల రాజన్న, మండలంలోని అణగారిన వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## ఈదురు గాలులుకు అరటి తోట నేలమట్టం

**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** ఆదివారం ఓబులవారిపల్లె మండలంలోఈదురు గాలులకు నాలుగు ఎకరాల అరటి చెట్లు నేలమట్టం అయ్యాయి. ఓబులవారిపల్లి రాళ్ళ చెరువుపల్లి ఇరువైపులా ఉన్న అరటి చెట్లు నేలమట్టం అవడంతో ఒక్క సారిగా మిగతా రైతులలో గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. రాళ్ళ చెరువు పల్లి పంచాయతీకి చెందిన కృష్ణారెడ్డి అరటి తోట ఉన్నట్టుండి ఒక్కసారిగా గాలి వీచడంతో అరటి తోట నేలమట్టం అయింది. అప్పులు చేసి అరటి తోట పండిస్తే సమయంలో ఇలా జరుగుతుంటే దిక్కుతోచక ఏం చేయాలో అర్థం కాని స్థితిలో రైతులు దిగులు చెందుతున్నారు. సంబంధిత అధికారులు చొరవచూపి సహాయం చేయాలని కోరుతున్నారు.



## విస్తృత వాహనాలు తనిఖీ

### ఎస్సై మహమ్మద్ రఫీ

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారు లోని సిద్ధవటం బద్వేల్ ప్రధాన రహదారి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం మండల ఎస్సై మహమ్మద్ రఫీ విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్సు, మరియు వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని వాహనదారులకు తెలియజేశారు ద్విచక్ర వాహనదారులకు ప్రతి ఒక్కరికి హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## యూటీఎఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**నందలూరు మేజర్‌న్యూస్:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం యూ టీఎఫ్ ఆధ్వర్యంలో నందలూరు ఎం. ఆర్.సీలోనిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందలూరు ఎం.ఈ. ఒ.1 ఎల్. నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భా౦తరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అడుగు జాడల్లో బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు , ప్రజా స్వామ్యంలో ఉండే ప్రజానీకానికి అండగా ఉండాలని. నేడు భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఉన్నతమైనదిగా ఉన్నది అంటే అది బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క కృషి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేలా భారతదేశాన్ని ముందుకు నడిపించేలా భవిష్యత్తును ముందుగానే ఆలోచించి భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన ఆర్థికవేత్త అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం విద్యారంగ పోటీల్లో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్లు షేక్ రౌఫ్ బాష, మలిశెట్టి వెంకట రమణ, యూ. టీ ఎఫ్ నాయకులు ముక్కర హరి నాథ్., కాకి రమేష్ జోషి, జీ.కృపానందం.. ఎన్.శామ్యూల్,వీరనాలసుధాకర్, ఓ.జే.. సురేష్,కె.ఆనంద్,అరెంచిన్నరెడ్డన్న, వీ. ఇమామ్‌బాష, నాగూరు రవి, ఎస్.టీ. యూ. నాయకులు అల్లం అశోక్ కుమార్, షేక్ షఫీ వుల్ల, వై.మహేశ్వర బాబు, జంగంశెట్టీ చంద్ర కుమార్, చలపాటి నరసింహా రావ్, శివ ఫణీంద్ర, ప్రముఖ న్యాయవాది. విశ్రాంత రైల్వే అధికారి ఆనంద్ కుమార్, మహిళా నాయకురాలు సందాని, లక్ష్మమ్మ, మల్లీశ్వరి, స్థానిక సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఏ..వరప్రసాద్, పాటూరు పి యి టీ జగన్, లైబ్రేరియన్ వెంకట సుబ్బయ్య, గొల్లపల్లి రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రాజెక్టులు పరిస్థితి ఏంటి అని అన్నమయ్య జిల్లాలో వరదలకు కొట్టుకుపోయిన ప్రాజెక్టుల నిర్మాణం ఎప్పుడో చేపట్టుతారని కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ ప్రశ్నించారు.సోమవారం అయన రాయచోటి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూరాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టుల ఊసే పట్టించుకోవడం లేదన్నారు.గత రెండు సంవత్సరాలు క్రితం వరదల తాకిడికి తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు గురించి గానీ,అసంపూర్తిగా ఉన్న పింఛా ప్రాజెక్టు గురించి గానీ పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. మేము అధికారంలోకి వస్తే కృష్ణా జలాలను హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని చెప్పి,నేటికీ ఆ ప్రాజెక్టుల గురించి పట్టించుకోకపోవడం దారుణమన్నారు.అన్నమయ్య జిల్లాలో అభివృద్ధి అంతంత మాత్రం గానే ఉందని,జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా వాసిగా ఉండి కూడా ఇద్దరు మంత్రులు జిల్లా అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు.రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉన్నప్పటికీ కేంద్రం నుంచి ఎటువంటి నిధులు తీసుకురాకపోవడం, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టక పోవడంతో నేడు రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు చాలా అధ్వానంగా ఉన్నాయన్నారు.జిల్లాలో ఎక్కడ చూసినా తాగునీటి సమస్యతో గ్రామీణ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారని చెప్పారు. హంద్రీ-నీవా ప్రాజెక్టును ఊసే లేదని,సాగునీరు,తాగునీరు లేక జిల్లా వాసులు ఇబ్బందులు పడుతున్నారని,వెలిగల్లు ప్రాజెక్టు నుండి అదనపునీటి పథకం ద్వారా పైప్ లైన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్య తీర్చాలనిఆయనకూటమిప్రభుత్వాన్నిడిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షులు దర్బార్ భాష,ఖదీర్,చెన్న కృష్ణ,పట్టణ అధ్యక్షులు బాబా సర్దార్,చీఫ్ సెక్రటరీ అమిర్ భాష,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,విజయ,చాన్ బాషా,బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు



**పీలేరు మేజర్‌న్యూస్ :** అగ్నిమాపక వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జరుపు కుంటారు. ఎందుకనగా 1944 ఏప్రిల్ 14 న ముంబాయి ఓడరేవు లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 231 మంది ప్రజలు మరణించారు , సుమారు 476 మంది ప్రజలు క్షతగాత్రులు అయినారు. వీరితోపాటు 66 మందిఅగ్ని మాపక సిబ్బంది మరణించారు. అప్పటి నుండి అగ్నిమాపక శాఖ వారు ప్రతి సంవ త్సరం వారి జ్ఞాప కార్థం అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకుజరుపుకోవాలని నిర్ణయిం చారు . అందులో భాగంగా సోమవారం స్మారక దినం పాటిస్తూ అసువులు బాసిన అగ్నిమా పక సిబ్బందికి 2 నిమిషాలు పాటు మౌనం పాటించి శ్రధాంజలి ఘటించారు. అలాగే పీలేరు శ్రీ దుర్గ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత అమరేంద్ర నాయక్ కరపత్రాలు పంపిణి చేయడమైనది.ఈ కార్యక్రములో పీలేరు అగ్నిమాపక కేంద్రాధికారి యస్ . మస్తాన్, లీడింగ్ ఫైర్ మెన్ , కె.నాగి రెడ్డి ,ఎస్.చల పతి,హేమాద్రి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్వేలి విద్యారంగంలో 2దశాబ్ద కాలం పైగా సేవలందిస్తున్న విద్యా సంస్థ

ఇంటర్మీడియట్ ఫలితాలలో 88% ఫలితాలు సాధించిన సాయి జూనియర్ కాలేజ్




**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సాయి జూనియర్ కళాశాల 88% ఫలితాలు సాధించడం జరిగింది. ఆ కళాశాల ప్రిన్సిపల్ అయిన నూక శ్రీనివాసులు రెడ్డి దాదాపు 20 సంవత్సరాల నుండి చిట్వేలి లో విద్యా సంస్థ స్థాపించి చిట్వేలి ప్రజలకు ఉన్నత విద్యను కూడా అందుబాటులోకి తీసుకువచ్చి చదువుకోవాలని సంకల్పం ఉన్నవారికి అద్భుతమైన అవకాశం కల్పించాడు. ఇంటర్మీడియట్, డిగ్రీ ,పోస్ట్ గ్రాడ్యుయేషన్ లాంటి కోర్సులు కూడా చిట్వేలిమండలానికి తీసుకురావడంలో ఆయన కృషి ఉంది. అని చెప్పాలి ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు జరిగినాయి .కాబట్టి ఫలితాలు ఆ స్థాయిలో రావడం జరిగింది. చాలా తక్కువ ఫీజుతో ప్రైవేటు విద్యాసంస్థలను నడుపుతూ ఇలా మండల స్థాయిలో కూడా మంచి ఫలితాలు రావడంతో శ్రీనివాసుల రెడ్డికి కృతజ్ఞతలు మండల ప్రజలు తెలియజేస్తున్నారు . శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో బాగా రావడానికి తొందరగా సిలబస్ ను పూర్తి చేయించి ప్రతి సబ్జెక్టుకు అధ్యాపకులు నియమించి ప్రతిరోజు ఒక సబ్జెక్టు ఎగ్జామ్ కండక్ట్ చేసి అప్పటికప్పుడే ఆ ఎగ్జామినేషన్ పేపర్లను దిద్ది వారికి అనగా విద్యార్థులకు తెలియజేస్తూ తమ తప్పులను ఏం చేశారనేది అప్పటికప్పుడు తెలియజేస్తూ ఉన్నామని కచ్చితంగా హార్డ్ వర్క్ విద్యార్థుల చేత బాగా చేయించడంతో ఈ స్థాయి ఫలితాలు వచ్చాయి .అలాగే నిరంతరం విద్యార్థులను పర్యవేక్షిస్తూ వారు ఎక్కడ బలహీనంగా ఉన్నారు అని ఆ ప్రశ్నలను మరలా మరలా విద్యార్థుల దగ్గర చదివించడం అధ్యాపకులు ముం దంజలో ఉండడంతో అటు అధ్యాపకులు ఇటు విద్యార్థులు కృషి ఫలితాలసాధనలోసాధ్యమైనదనిఆయనతెలియజేశారు. ఇంటర్మీడి యట్, డిగ్రీ ,రెగ్యులర్‌తో పాటు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ,ఓపెన్ డిగ్రీ, ఓపెన్ పీజీ ఎంబీఏ లాంటి కోర్సులు అందుబాటులోకి తీసుకురావడం మండల ప్రజలకు అద్భుతమైన సువర్ణ అవకాశము . మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి . విద్యార్థుల ఫలితాల సాధనలోకచ్చితంగాఆధ్యాపకులదిఆకళాశాల ప్రిన్సిపల్ దే ఉంటుంది. సామాజికంగా సమాజంలో ఉన్న వ్యక్తులు ఎవరూ ఏమీ చేయలేరు .

## యుగపురుషుడు బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్

డా.అనిల్ కుమార్



**రాజంపేట, మేజర్ న్యూస్:** యుగపురుషుడు బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలో గల ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ బీఆర్ అం బేడ్కర్ 134 వ జయంతోత్సవాలును ఘనం గా నిర్వహించారు. తొలుత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ అనిల్ పూలమాలలేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మస్తాన్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి దిశ దశలు నిర్దేశించిన బాబాసాహెబ్ అంబేడ్కర్ కారణజన్ముడన్నారు. నేటి సమాజం బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనకు పునారంకితం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మరియు హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాటలో పయనిద్దాం

- సమ సమాజ స్థాపనకు కృషి చేద్దాం - రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనివాసరాజు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేసిన బాటలో పయనించి సమ సమాజ స్థాపనకు కృషి చేద్దామని జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు ప్రకటనలో తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని రాజంపేట పట్టణం, ఎల్లమ్మ ఆలయం వెనుక గల జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) నందు యల్లటూరు శ్రీనివాసరాజుఆదేశాల మేరకు నేడు జనసేన పార్టీకార్యాలయమునందుజనసేన నాయకు లు, జనసైనికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో పెడకాల సుధాకర్ రాయల్, జనసేన పార్టీ మండల నాయకులు కోలాటంహరికృష్ణ,బండ్ల నాగరాజ, ముత్యాల చలపతి,నారదాసు రామచంద్ర, మౌల, శివ శంకర్ రాజు,సారా రాజేష్, సుబ్బయ్య, రామాంజి, ఫారుఖ్ బాష, ప్రవీణ్, నాగేంద్ర, యెద్దల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాడ వాడలలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**కె.వి.పల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలం, కంభి రెడ్డి గారి పల్లి ఎస్టీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు.వేడుకలకు ముఖ్య అతిథులుగా విశ్రాంత తహసీల్దార్ ఎం.బలరాం, సీనియర్ గిరిజన నాయకులు జీవి రమణ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సేవలు, ఆయన రాజ్యాంగ నిర్మాణంలో పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గిరిజనులు ఎస్టీ కార్పొరే షన్ ద్వారా అందుబాటులో ఉన్న సబ్సిడీ యూనిట్లను పొందాలని, మహిళలు డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు పొందుతూ ఆర్థికంగా స్వావలంబులు కావాలని సూచించారు. ఈ తరహా కార్యాచరణలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయని



వ్యాఖ్యానించారు.జిల్లా గిరిజన నాయకుడు కిల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ మారుమూలంగా ఉన్న కంభిరెడ్డిగారి పల్లి ఎస్టీ కాలనీలో ఈ విధంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం అభినంద నీయమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, ఉపాధ్యాయులు జానం సుజాత, పెరం రమేష్, రైల్వే విశ్రాంత ఉద్యోగి రమణయ్య, గిరిజన నాయకులు గానుగపెంటసిద్దు, నారాయణ, పులి మల్లేశ్వరి, కోట వెంకట్రామయ్య, నరసప్ప, సహదేవ్, మహేష్, గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో కన్నుల పండుగలా అంబేద్కర్ జయంతి వేడుకలు




– ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ సృష్టికర్త,ఆధునిక మనువు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మదనపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ వి.మనూజా రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై నివాళులర్పించారు.అనంతరం ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ కూడలిలో మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మాల మహానాడు నేత యమల సుదర్శనం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దఎత్తున మాలమహానాడు ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పేద,బడుగు ప్రజల కోసం సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, కమిషనర్ ప్రమీల,వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి,కౌన్సిలర్ ప్రసాద్ బాబు,ఒకటో వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాసులు,బాలు స్వామి,కత్తి లక్ష్మన్న,ఆర్ఎస్ షంషేర్,మస్తాన్,వేంపల్లి సోమశేఖర్ నాయుడు ,కౌన్సిలర్సుగుణఆంజనేయులు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర పెద్దఎత్తునతెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# సమాజ సేవకులు...యంగ్ ఇండియా పౌండేషన్ సభ్యులు

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు సమాజ సేవలకు సరైన నిర్వచనం చెబుతున్నారు. సోమవారం పౌండేషన్ జాయింట్ సెక్రటరీ మిండిగళ్ళు లక్ష్మణ్ స్నేహితుడు గుత్తి కిరణ్ కుమార్,దీపిక కుమార్తె సాహితి పుట్టిన రోజుని పురస్కరించుకొని స్నేహితునికి బహుమతిగా బెంగుళూరు నగరంలోని విషన్ ఇండియా ఆశ్రమంలోని వృద్ధులు మరియు వికలాంగులకు అన్నవితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ఫౌండేషన్ కార్యక్రమాల్లోనే కాకుండా తమ కుటుంబాలు,స్నేహితుల కుటుంబాల్లోని శుభకార్యాలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.సభ్యుల సహకారంతో ఫౌండేషన్ కార్యక్రమాలు దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నామన్నారు. అందరి సహకారంతో ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మిండిగళ్ళు లక్ష్మణ్ శ్రావణి,సింగనమధుసూదన్ రెడ్డి, సభ్యులు అనిల్,చందనతదితరులు పాల్గొన్నారు.




# రామాపురం మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని పలు కార్యాలయాల్లో స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. చిట్లూరు గ్రామంలో క్లస్టర్ ఇంచార్జి రామకృష్ణ గౌడ్ మండల టిడిపి నాయకులు గాలివీటి సురేందర్ రెడ్డి దేవదర్శన్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మా నిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ ఆ గ్రామంలోని దళితులు సోమవారం రాజ్యాంగ వేత్త అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ దళితులకు బడుగు బలహీన వర్గాలకు రూపొందించిన చట్టాలను స్మరించుకుంటూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగపరంగా ఆయన రూపొందించిన రాజ్యాంగ చట్టాలను వారు స్మరించుకుంటూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయ కొట్టి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, తాటిగుట్ల సదాశివారెడ్డి ఐటిడిపి గణేష్, డీలర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున పొసల వెంకటరమణ, బాలిపోగు వెంకటరమణ, వంగిమల్ల నాగేశ్వర ,బాల, పెదవీటి రెడ్డయ్య, బాలిపోగు కిరణ్ బాలాజీ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అగ్నిమాపక వార్షికోత్సవాలు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట అగ్నిమాపక కేంద్రం నందు అగ్నిమాపక వారోత్సవముల ప్రారంభోత్సవము సోమవారం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా రాజంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ జి.రమణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర చిత్ర పటానికి పూలమాల వేసి అగ్ని ప్రమాదం నందు చనిపోయినా సిబ్బందికి నివాళులు అర్పించారు. తరువాత అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పించే గోడ కరపత్రాలు ను ఆయన చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ జి.రమణయ్య మాట్లాడుతూ అగ్నిమాపక సేవలు కొనియాడదగినవని, వారు అగ్నిప్రమాదాలే కాక రోడ్డు ప్రమాదాలు, వరదలు వచ్చినప్పుడు రక్షణ, సహాయక చర్యలు, ఇలా అన్ని రకాల రక్షణ సహాయక చర్యలలోసమర్థవంతంగా పని చేస్తున్నారని,అదేవిధంగాప్రజలందరూ అగ్ని ప్రమాదాలపై అవగాహనను కలిగి ఉండాలని తెలియజేసారు. అదే విధంగా రాజంపేట కేంద్రధికారి మాబు సుభాన్ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా వారం రోజులపాటుపెట్రోలుబంకులు, పాఠశాలలు, అపార్ట్మెంట్స్, పరిశ్రమలు మొదలగు ప్రదేశాలలో అగ్నిప్రమా దాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమము నందు రాజంపేట అగ్నిమాక సిబ్బంది, ప్రజలు,పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మిక కుటుంబంలో వికసించిన విద్యా కుసుమం



**రామాపురం మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య కార్మిక కుటుంబంలో విక సించిన విద్యా కుసుమం పూతోక శివశంకర్ మండలంలోనిశుద్ధమల్లపంచాయతీఎగువ దళితవాడకు చెందిన పూతోక రవణమ్మ గంగులయ్య దంపతుల సంతానం శివశంకర్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 973/1000 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడురవణమ్మ రాయచోటి మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికురా లుగా పనిచేస్తూ తన కుమారుని చదివించుకోవాలన్నా లక్ష్యంతో రాయచోటి ప్రతిభ కాలేజీలో చేర్పించితమకష్టాలుఏవితనకుమారునికిగుర్తుకురా నివ్వకుండా కుమారుని చదివించుకుంది తల్లిదండ్రుల ఆశయాలు తగ్గట్టుగా శివశంకర్ కష్టపడి చదివే టాప్ స్కోర్ మార్కులు సాధించి టాపర్గా నిలిచాడు తన కొడుకు సాధించిన విజయంతో తల్లిదండ్రుల సంతోషానికి ఆకాశ హద్దుగా ఉన్నది తాము చేస్తున్నది పరిశుద్ధపనైనతనకొడుకు సాధించిన విజయంతో రాయచోటి మున్సిపాలిటీలో రవణమ్మ గంగులయ్య కుమారుడు శివశంకర్ సాధిం చిన మార్కులగురించి తోటికార్మికులు మున్సిపాలిటీ ఆఫీస్ ఉద్యోగులు చర్చిం చుకోవడం సంతోషంగా ఉందన్నారు ఇక్కడ సుమతి శతకం లోని పద్యం గుర్తుకొస్తుంది పుత్రోత్సవం తండ్రికి పుత్రుడు జన్మిం చినప్పుడుకలుగదు జనులపుత్రుని కనుగొని పొగడగా నాడు కలుగును సుమతి

# అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుదాం

మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మండల టిడిపి అధ్యక్షులు ఏం. బానుగోపాల్ రాజు పేర్కొన్నారు. .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వీరబల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ,గడికోట చిన్న నాగిరెడ్డి పల్లి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలవూలలువేసిఘనంగానివాళులర్పించారు.అలాగేమట్లి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు .ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ రాజ్యాంగం రూపకర్త అంబేద్కర్ కృషివల్లే నేడు అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత దక్కుతోందని తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు రెడ్డిప్ప రెడ్డి ,సర్పంచ్ నాగార్జున చారి ,మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షులు ఆంజనేయులు ,మహిళా అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ, భాస్కర్ రాజు,తెలుగు యువత నాయకులు నేతి రమేష్ , బిజెపి నాయకులు నరేంద్ర, జనసేన మండల కన్వీనర్ వెంకటేష్ ,జయ రామ,ప్రతాప్ రెడ్డి, లక్ష్మిరెడ్డి,మాజీ సర్పంచ్ మల్లికార్జున, నాగప్ప నాయుడు, జన మేజయుడు,వీరాంజులు నాయుడు, సీతారామ రాజు ,మధు, భాస్కర్, పవన్‌కళ్యాణ్,వినయ్ఎస్సీ నాయకులు నంసింహులు,వెంకటరమణ,పవన్,అలీ బా బు, రమణ,నాగేంద్ర,వేణు,ప్రసాద్ పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరుబడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్134వజయంతి సందర్భంగా ఉదయం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపినాయకులుకార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు, భారీగా పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ప్రముఖ సంఘ సంస్కర్తడా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి రైల్వే కోడూరు పట్టణంలోని విగ్రహానికి ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతేకాకుండా ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ సేవలు అమూల్యమైనవని, ఆయన చూపించిన మార్గంలోనే పార్టీ ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని .. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలన్న సందేశాన్ని ప్రజలకు అందించారు.



## మిట్స్ కళాశాలలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమ వారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజికంగా దేశపు రోగతికి మార్గదర్శనం చేసిన మహనీయుడు మన అంబేద్కర్ అని తెలిపారు. ఇప్పటికీ ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని,ఆయన సూచించిన మార్గాలే పాలకులకు మార్గదర్శకాలని,ఆయన ఆలో చనల నుంచి జాలువారిన నిర్ణయాలు, ప్రతి పాదనలు సమాజ ప్రగతికి సోపానాలుగా నిలిచాయన్నారు. ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఆయన గొప్పదనాన్ని నెమరేసు కోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా యువత తరాలు ఆయన ఆశయాలను ఆకళింపు చేసుకుని, సమానత్వం,బౌద్ధికత,మానవత్వం వంటి విలువలనుతమ జీవితాల్లో అనుసరించాలి. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, సమాజంలో మార్పు తీసుకురావడానికి మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కో- ఆర్డినేటర్ రాజేష్,ట్రైనర్ ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతావని మెచ్చిన ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

– నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ కితాబు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారతావని మెచ్చిన ముద్దుబిడ్డ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు.స్వర్గీయ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం మదనపల్లె పట్టణం,బెంగుళూరు బస్టాండు ఇందిరమ్మ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ స్వయం కృషి,స్వీయ ప్రతిభతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారన్నారు.కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ఆయన ప్రోత్సహించారని కొనియాడారు.ప్రస్తుతం జరుగుతున్న బిజెపి పాలనపై విమర్శలు గుప్పించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేటి వరకు బ్రతికి వుంటే ఈ పాలన చూసి మరో పోరాటం చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ఉనికి కోసం మళ్ళీ కులవ్యవస్థ తెచ్చి ప్రజలను బానిసలుగా చేసుకోవడానికి కంకణం కట్టుకుందని ఆరోపించారు. హిందుత్వం మాటున హిందువులను బానిసలుగా చేసుకోవడానికి పన్నాగం పన్నుతోందన్నారు.ముస్లింలను అణిచివేయడానికి వక్ఫ్ సవరణ చట్టం తీసుకు వచ్చిందని,ముస్లింల దెబ్బకొట్టడానికే ఈ చట్టం తెచ్చారని ఆరోపించారు.ఇప్పుడు ముస్లిం,వచ్చే రోజులలో క్రిస్టియన్, తరువాత హిందువులు ఇలా అందరి మీద వారి ఆధిపత్యం చలిస్తారని ప్రజలంతా ఆలోచించాలని కోరారు.మరోవైపు వక్ఫ్ సవరణ బిల్లుకు ముస్లింలే కాకుండా ఇతర మతస్తులు కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు.వక్ఫ్ సవరణ బిల్లు రాష్ట్ర,దేశ సమస్య మాత్రమే కాదు, ముస్లింల హక్కుల హరించే ఈ బిల్లు లోకసభలో పెట్టడం చరిత్ర క్షమించదని,తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ బిల్లుకు చంద్రబాబు నాయుడు,నితీష్ కుమార్ మద్దతునివ్వడం సమంజసం కాదన్నారు. బిజెపి కంటే చంద్రబాబునాయుడు,నితీష్ కుమారులే ప్రమాదకరమైన వారని విమర్శించారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి విరుద్ధంగా నరేంద్ర మోడీ పాలన కొనసాగుతోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ పీర్,మీనా కుమారి, ఈశ్వరమ్మ సిపిఐ నాయకులు పి.ఎల్.నరసింహులు, కృష్ణప్ప ,సాంబశివ,మురళి,ముబారక్,తిరుమల,దేవా తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్‌కి నివాళులర్పించడం జరిగినది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో మాస్ సంగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కొమరాలరాజశేఖర్,ఉపాధ్యక్షులు నగరపాటి నాగరాజు, రాష్ట్ర కమిటీ మెంబర్ గంపల హేమేశ్వర్,కోశాధికారిచిలుకూరి రామచంద్ర,కార్యదర్శికోడూరువంశీ, నియోజకవర్గ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి రామచంద్ర, మండల అధ్యక్షురాలు ఎద్దల బాలచంగమ్మ, పెదపాటి రామచంద్ర, హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియన్ ప్రెసిడెంట్ షేక్ జుబేర్ మరియు కార్యవర్గ సభ్యులు కోడూరు సుబ్రహ్మణ్యం, గంపల సుబ్రహ్మణ్యం, కోడూరు శివకుమార్, కోడూరు వెంకటేష్, అక్కల ప్రకాష్, వెంకటేష్ తదితరులు పాల్గొని ఆ మహా నాయకుడికి నివాళులర్పించడం జరిగినది.

## 14 నుండి అగ్నిమాపక వారోత్సవాలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అగ్నిమాపక వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అధ్యక్షులు ఎం వి కుమార్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ప్రమాదాలు జరిగిన వెంటనే నివారణ చర్యలు ఏ విధంగా చేపట్టాలోఈకార్యక్రమం ద్వారా తెలుసుకోవచ్చని వారు పేర్కొన్నారు. ముఖ్యంగావేసవికాలంలోఎక్కువఅగ్నిప్రమాదాలు జరుగుతుంటాయని చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పంతగాని

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని రంగనాయకులపేటలో సోమవారం అత్యంత వైభవంగా శ్రీరామ నవమి మహోత్సవాల్లో రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించి భక్తులతో కొద్దిసేపు ముచ్చటించారు. బాల్యదశనుంచిశ్రీరామనవమివేడుకలలో పాల్గొనడం ఆనవాయితీగా ఉందని తనకు ఉత్సవాలంటేనే ఎంతో ప్రీతి ప్రధమని ఆయనఅన్నారు. అనంతరంశ్రీసీతారామలక్ష్మణలవిగ్రహాలను ఊరేగిస్తూ పంతగాని నరసింహ ప్రసాద్ ను రక రకాల రంగులతో ముంచెత్తారు. మల్లెం హేమంత్, సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్ నాయుడు మస్తాన్ తో పాటు టిడిపికి చెందిన యువత పాల్గొన్నారు.



## పిటిఐల పదవి విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని వినతి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లలో డ్రాయింగ్, క్రాఫ్ట్,పీఈటి,సంగీతం,మరికొన్ని విభాగాల లో పార్ట్ టైం టీచర్లుగా పనిచేస్తున్న వారి పదవి విరమణ వయసు 62 ఏళ్లకు పెం చేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డినిపార్ట్‌టైం టీచర్ల సంఘం (138/2017) రాష్ట్ర అధ్యక్షుడు హాజీ మలంగ్, కోశాధికారి బద్వేలి చిన్న వెంకటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరదేశి ఓబన్న కోరారు. కడప జిల్లా ఎర్రగుంట్ల లోని ఆయన నివాసంలో సోమవారం పిటిఐల సంఘంనాయకులుఆయన్ను మర్యాద పూర్వంగా కలిశారు. ఆయనకు సమస్యలను వివరిస్తూ పిటిఐలను ఒకేషనల్ టీచర్లుగా మార్చి , కనీస వేతనం అమలు చేసేందుకు కృషి చేయాలని ఆయనకు వారు వినతి పత్రంఅందజేశారు. ఈవిషయాన్నిత్వరలోనేవిద్యాశాఖఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని మల్లు రఘునాథరెడ్డిహామీఇచ్చినట్లుపిటిఐనాయకులుతెలిపారు. కడపజిల్లా కమిటీసభ్యులు సుబ్ర హ్మణ్యం, చిన్నయ్య, వసుధ, పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఇద్దరికీ తీవ్ర గాయాలు

**కె.వి పల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం, వగళ్ల పంచాయతీ, నారమాకుల పల్లి వద్ద ఆటో బోల్తా పడటంతో ఇద్దరు తీవ్ర గాయాలు అయ్యాయి. పీలేరు నుంచి గర్నిట్టకు దోసకాయలు లోడ్‌తో వెళ్తున్న ఆటో అదుపుతప్పడంతో ఆటోలో తీసుకెళ్తున్న దోసకాయలు అంతా రోడ్డు పాలు అయ్యాయి. ప్రవీణ్ (19) డ్రైవర్ కి మరియు డ్రైవర్ తండ్రి మదన్మోహన్ (45) గాయాలైనట్లు స్థానికలు తెలిపారు. గాయాలైన ఇరువురిని 108 అంబులెన్స్ సాయంతో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కె.వి పల్లి పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## అంబేద్కర్ జయంతికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గోశాల దేవి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఎస్సీసెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి సందర్భముగా,ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా గోసాల దేవి రాష్ట్ర నాయకులు శాంతయ్య,ఇరువురు మాట్లాడుతూరాజ్యాంగం సమా జంలోని ప్రతి వ్యక్తికి ,స్వేచ్ఛ ,మానవత్వం,గౌరవం కల్పించే జీవన శ్వాస,అని నివాదాలు ఆయన స్ఫూర్తిని మన గుండెల్లో నింపి, కుల, మమత, లింగవేదాలను అధిగమించిన ఐక్యంగా నడవాలని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అట్టడుగు వర్గాల అభ్యున్నతకు విశేష కృషి చేసిన మహనీయుడు ప్రపంచ మేధావులలో ఒకరిగా గుర్తింపు పొందిన మహానుభావుడు ఆర్థికవేత్త సంస్కరణ రాజకీయ మేధావి మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా ఆయన ఈ దేశానికి పీడిత వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి గూర్చి పలువురు మాట్లాడుతూ గుర్తించినారు ప్రస్తుతం భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క రాజ్యాంగాన్ని మరి ముఖ్యంగాప్రతి ఒక్కరూ అంబేద్కర్‌యొక్కఅడుగుజాడల్లోనేనడిచిరాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలని తెలిపారు ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అన్నమయ్య జిల్లా ఫోక్ పర్సన్, డాక్టర్,సయ్యద్ అహ్మద,పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్,చిట్వేలు మండల అధ్యక్షుడు, చల్లా శ్రీనివాస్,జిల్లా నాయకుడు ఉప్పుటూరు బ్రహ్మయ్య,మహిళరైల్వే కోడూరు నియోజక వర్గం నాయకురాలు,సిగమాల సలోమి,ఉప్పటూరి ఆదిలక్ష్మి,కోడూరు ఎస్సీ నాయకుడు విజయభాస్కర్, సుబ్రహ్మణ్యం, విద్యార్థినాయకుడు బొమ్మి రాజేష్ మొదలగువారు నివాళులర్పించారు.

# ఇంటర్ ఫలితాలలో బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినుల అద్వితీయ విజయం



### - ప్రత్యేకంగా అభినందించిన ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : ఏపి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మదనపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తిస్పష్టం చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం నందు బైపీసీలో సభల్ ఫిర్దోస్ 1000మార్కులకి గాను 982 మార్కులతో మొదటి స్థానం,హెచ్ఈసి నందు ఏబి ఇక్రా 1000 మార్కులకిగాను 959 మార్కులతో ద్వితీయ స్థానం,సీఈసీ నందు యస్.సమీరా 1000 మార్కులకి 933 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. అదే విధంగాద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో యస్.అర్షియాఏటికోర్స్‌నందు 1000 మార్కులకి గాను 945 మార్కులతో ప్రథమ స్థానం,నర్సింగ్ కోర్స్ నందు ఎస్ హలీమా 1000కి 941 మార్కులతో ద్వితీయ స్థానం,సిరికల్చర్ నందు వీఆర్ రుచిత 1000కి 912 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో ఎంపీసీలో యస్.అప్స 470కి 456 మార్కులతో ప్రథమ స్థానం,బైపీసీ నందు యస్.సఫియా ఫిర్దోస్ 440 మార్కులకిగాను 421 మార్కులతో ద్వితీయ స్థానం,చేసినందు ఎం.సహాద 500కి 434 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.మొదటి సంవత్సరం ఒకేషనల్ విభాగంలో సిరికల్చర్ నందు 500కి 472 మార్కులతో ప్రథమ స్థానం,జి.ఇందు 500 మార్కులకుగాను 461 మార్కులతో ద్వితీయ స్థానం,నర్సింగ్ నందు 500లకుగాను ఎస్.శిరీష 470 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందిం చారు.ప్రోత్స హించిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యలో మరింత చక్కగా రాణించి మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల అధ్యాపక బృందం అభినందించింది.

# బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వై.రవీంద్ర మాదిగ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : బహుముఖ ప్రజ్ఞాశాలి,ఆధునిక మనువు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారతదేశానికి దిక్సూచి అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మాదిగ పేర్కొన్నారు.సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు వై.రవీంద్ర ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ కూడలి, గొల్లపల్లి,బసినికొండ వద్ద వైభవంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేసి ఘనంగా నివాళులర్పించారు.అగ్రవర్ణాలు ఆధిపత్యం చెలాయిస్తున్న ఆ రోజుల్లో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించార న్నారు.ఆయన సమర్థతను గుర్తించి ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా నియమించారన్నారు.అదే స్ఫూర్తితో తన మేధస్సును ఉపయోగించి భారతదేశానికి అత్యంత దృఢమైన రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.దేశ అభివృద్ధి కోసం అంబేద్కర్ విశేష సేవలు అందిం చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ టౌన్ ఇంచార్జి వై.రాజా,ఎంఎస్పీ మండల ఇంచార్జి ఆర్.శ్రీరాములు,రమణ,నాగ,నరసింహులు, వెంకటేష్, రాము, వినయ్,రెడ్డికుమార్, భారత్, నాని, నాగేంద్ర, కార్తీక్ ,శేఖర్,బాలు,రోహిత్ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నతుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్ప గుచ్చాలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ నేడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నాం. సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కు పెట్టిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్. అంబేద్కర్ ఆలోచనలు రాబోయే తరాలకు కూడా మార్గదర్శకం, వారిని గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. న్యాయవాదిగా,ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంద న్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న ఇండియాలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన ఆశయాలనుస్ఫూర్తిగాచేసుకొనివిధుల్లో పునరంకితంఅవుదామని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పి. రాజారమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు,వి.జె.రామకృష్ణ,యం.పెద్దయ్య,ఆర్ ఎస్ఐలు,పోలీసుసిబ్బందిపాల్గొనినివాళులర్పించారు.

# బి.కొత్తకోటలో అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు







**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఇందులో భాగంగా పట్టణంలోని జ్యోతి చౌక్ వద్ద ఆయన విగ్రహానికి గజమాల వేసి కేక్ కట్ చేసి,బాణ సంచాలు పేల్చి,మిఠాయిలు పంచిపెట్టారు.భారతీయ అంబేద్కర్ సేన మండల అధ్యక్షులు, పలక వెంకటేష్ మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్, అందరివాడు, సామాజికవేత్త, ఆయన ఆశయాలను కొనసాగి స్తామని ఆయన జయంతిని అన్ని కుల సంఘాలు, నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల లో అధికారులు, జరుపుకోవాలని ఇదొక పండుగ వాతావరణం అని కొనియాడారు..జిల్లా కార్యదర్శి సింగన్న మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గారు ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఓటు హక్కుని, ఆయనే కల్పించారని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన బాస్ జిల్లా ఉపాధ్యక్షులు సచిన్, తంబలపల్లి తాలూకా నాయకులు కోగర మాధవ, సొట్ట గంగాద్రి, సి.నవీన్‌కుమార్,జరపల్లిరామాంజులు, కాంతారావు, నవీన్, రవీంద్ర, రాధాకృష్ణ, పిటిఎం శ్రీరాములు,జి.గంగాధర్, పులవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.మాల మహానాడు నాయకులు అలాగే సిపిఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి,సిపిఐ మండల నాయకులు ఎం. అష్రఫ్‌అల్లి, యస్.తంబయ్య శెట్టి,బీరంగి గ్రామ శాఖ కార్యదర్శి పి.నారాయణస్వామి, గంజిగుంట.శంకర,గట్టు.శంకర,పి.రామాంజి,జి. ఉత్పన్న,జి.రవణప్ప,బి.చిన్న వెంకటరమణ, అనిల్ కుమార్, శివకుమార్, కార్తీక్, శ్రీకాంత్,సంతోష్,ప్రశాంత్, గాయత్రి, నారాయణమ్మ, రమాదేవి,ఆదెమ్మ,ప్రేమ కుమారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

### - హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జన్మ దినాన్ని పురస్కరించుకొని బ్రిడ్జ్ ఇండియా సొసైటీ చైర్మన్ రిటైర్డ్ డిజీపీ ఇ.రాధాకృష్ణ ఐ.పి.యస్,సౌజన్యంతో స్థానిక శాసనసభ్యులు షాజహాన్ బాషా చేతులు మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులు ఎం.కృష్ణయ్య, పి.పుణ్యవతి, యస్.సొగరబీ, ఎం.అన్వర్ బాషా,ఎన్.జి.పద్మావతి తదితరులకు శాలువాలతో సత్కరించి నగదు,ప్రశంసా పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి సర్వోన్నతమైనదన్నారు.సమాజాన్ని ముందుకు నడిపించే రథసారథులు ఉపాధ్యాయులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెడ్ మాస్టర్ సుబ్బారెడ్డి, బ్రిడ్జ్ ఇండియా సొసైటీ ప్రెసిడెంట్ కె.రాజేంద్రన్,కోశాధికారి ఎ.వి.రమణ, ప్రధాన కార్యదర్శి వి.మునివెంకటప్ప,బ్రిడ్జ్ ఇండియా సోసైటీ సభ్యులు వి.సుధాకర్,ఎస్.వి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బీసీ రెడ్డి,హెడ్మాస్టర్ వై.ఎర్రయ్య, సహదేవ ఎల్ఐసి పెద్దఎత్తున ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పునఃప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** వైస్ ఎంపీపీ గౌరీ శంకర్ రాజు,సర్పంచ్ గంగరాజు, గ్రామస్తులు ఆహ్వానం వరకు సాయంత్రం బొమ్మవరం గ్రామం నందు పార్వతి వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునప్రతిష్ట పూర్వక కుంభాభిషేక మహోత్సవానికి హాజరై స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్సార్సీపి రాష్ట్రఅధికారప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అంతేకాకుండా కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముప్పాళ్ళ హేమనవర్మ, రైల్వే బోర్డు నెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, సర్పంచ్ రఫీ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగినదని మీడియాకు తెలిపారు.

# దేశానికి మార్గదర్శకం నేర్పిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

### - నారా లోకేష్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు సురేష్ యాదవ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దార్శనీకుడని నారా లోకేష్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు సురేష్ యాదవ్ పేర్కొన్నారు.సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని బెంగళూరు రోడ్డులోని కాలనీ గేట్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి వేంపల్లె రవి,శివ,రామ్మోహన్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి అంబేద్కర్ విశేష సేవలందించారన్నారు.ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ – రాయచోటిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటి మాసాపేట లోని సాయి శుభ కళ్యాణ మండపం లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మాండవ్య నది బ్రిడ్జి మీద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు తదితరులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. అంబేద్కర్ ఒక గొప్ప రచయిత, అనర్గళంగా మాట్లాడగలిగే ఒక వక్త, ఒక తత్వవేత్త, స్త్రీల హక్కుల కోసం పోరాడిన స్త్రీవాది, గొప్ప ఆర్థికవేత్త అని కొనియాడారు. అంబేద్కర్ పేరు వినగానే మనకు గుర్తుకొచ్చేది రాజ్యాంగమని, సుమారు రెండు సంవత్సరాల 11 నెలల సమయం తీసుకుని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించుకున్నామని, 1950 జనవరి 26 నుండి మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమంగా అమలయ్యే రాజ్యాంగం అని పేర్కొన్నారు. 1940 నుండి ఎన్నో దేశాలు స్వాతంత్రం పొంది రాజ్యాంగాలను రూపొందించుకున్నప్పటికీ వారి రాజ్యాంగాలు సరిగా అమలు అవ్వలేదని, మన భారతదేశ రాజ్యాంగం అద్భుతంగా అమలు అవడానికి ముఖ్య కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో సాంఘిక దురాచారమైన అంటరానితనానికి వ్యతిరేకంగా మెహర్ సత్యాగ్రహాన్ని ప్రారంభించి విజయవంతం అయ్యారని పేర్కొన్నారు. దళితులు వెనుకబడిన వర్గాల వారిపట్ల చూపించే అంటరాని తనానికి చెలించిపోయి రాజ్యాంగంలో వారి హక్కులను కాపాడేందుకు ఎన్నో అంశాలు చేకూర్చాలని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మహిళా వాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. 1947 వరకు అభివృద్ధి చెందిన ఎన్నో దేశాలలో స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు కల్పించలేదని అంబేద్కర్ రాజ్యాంగం లో స్త్రీలకు సమాన హక్కులు కల్పిస్తూ ఓటు వేసే హక్కును కల్పించారని పేర్కొన్నారు. విద్యతోనే సమానత్వాన్ని సాధించగలమని ఆయన ఎన్నో సంవత్సరాల క్రితమే పేర్కొన్నారన్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో ఆయన పీహెచ్డీ పట్టా పొందాలని భారత దేశ రిజర్వ్ బ్యాంక్ ను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు అన్నారు. ప్రస్తుతం ఝూర?ండ్ లోని దామోదర్ ప్రాజెక్టు, హిరాకుడ్ డ్యామ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించి భారతదేశ పారిశ్రామిక విప్లవానికి నాంది పలికారన్నారు. దామోదర్ ప్రాజెక్టు మరియు హిరాకుడ్ డ్యాం ప్రాజెక్టుల వల్లనే బీహార్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ఒక మాటలో చెప్పాలంటే ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ విదేశాలలో పెద్ద చదువులు చదివి చదివినప్పటికీ అంటరాని స్థలానికి గురయ్యారన్నారు. మహాత్మా గాంధీతో పోరాడి బలహీన వర్గాలకు పూనా అగ్రిమెంట్ ద్వారా రిజర్వేషన్ సాధించగలిగారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాడి సాధించిన రిజర్వేషన్లు లేకపోతే బలహీన వర్గాలకు న్యాయం జరిగేది కాదని పేర్కొన్నారు. ఆయన బుద్ధిజాన్ని స్వీకరించి ప్రజలలో సమానత్వాన్ని పెంపొందించేలా చేసేందుకు కృషి చేశారు. కుల వివక్ష పూర్తిగా పోలేదని, కుల వివక్షను పూర్తిగా రూపుమాపాలని, దానికి అందరం కృషి చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ను కీర్తించుకోవడం మాత్రమే కాదు సమాజంలోని కుల వివక్షను పూర్తిగా రూపు మాపినప్పుడే ఆయనకు ఘన నివాళి అని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్రబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయి అంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, కేవలం ఎస్సీలు మరియు





ఎస్టీల కు మాత్రమే ఆయన రిజర్వేషన్లను కల్పించలేదని, వెనుకబడిన కులాలు, అగ్రకులాలలో వెనుకబాటు తనానికి గురైన వారికి కూడా రిజర్వేషన్లు అందడంలో అంబేద్కర్ పాత్ర కీలకమన్నారు. దేశంలో మాత్రమే కాదు ప్రపంచంలో అత్యధిక విగ్రహాలు ఉన్న ఏకైక నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందితేనే ఆయనకు ఘన నివాళులు అర్పించినట్లని పేర్కొన్నారు. భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పల్లం తాతయ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కీర్తి హిమాలయాల కంటే ఎంతో ఎత్తైనదని, ఆయన అడుగుజాడల్లో అందరం నడవాలి అన్నారు. డివిఎంసి సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ.... బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం రాజ్యాంగం నిర్మాత కాదని, కార్మికుల పని సమయాన్ని 12 గంటల నుండి 08 గంటలకు తగ్గించిన నాయకుడని, స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు కల్పించిన నాయకులని, దేశంలో అన్ని అణగారిన వర్గాల నాయకుడని పేర్కొన్నారు. నేడు ఒక బీసీ నాయకుడు దేశ ప్రధాని అవ్వడం కేవలం అంబేద్కర్ వేసిన పునాది వల్లనే సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, ఎమ్మార్పీఎస్ నాయకులు, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని నాయని చెరువుపల్లి రోడ్డు వద్ద తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులుకాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వ యం కృషి తో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఉన్నతాధికార హోదాలు, ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయనిచెప్పారు. ఎన్నోఉన్నతపదవులనుసైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సహాయాలా కోసం అర్హత కలిగిన వారు ఈరోజు నుండి దరఖాస్తు చేసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ఎర్రగుడి సురేష్, గుత్తికొండ త్యాగరాజు, రామాంజులు,కేవీ రమణ, సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు అంజనప్ప, మాలల సంఘం అధ్యక్షుడుకేరాము, సెక్రెటరీ కె రమేష్ బాబు, తుంగపల్లి హరి, ప్రవీణ్, నవీన్, రఘు, రెడ్డప్ప, గంగాదేవి, ఆటో కార్మికులు, గృహ నిర్మాణ కార్మికులు, రైతు సంఘం నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన మైనార్టీ సోదరులు

**రాజంపేట ,మేజర్ న్యూస్:** బిఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం అని స్థానిక పాత బస్టాండ్ మసీదు ప్రెసిడెంట్ సయ్యద్ గౌస్ బాషా పేర్కొన్నారు. సోమవారం భారత దేశ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక "ముస్లిం మైనార్టీ వెల్ఫే ర్ అసోసియేషన్" ఏర్పాట్లు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో సామాజిక న్యాయాన్ని ,సమానత్వాన్ని, దేశ సమగ్రతను పటిష్టపరిచే విధంగా భారతదేశాన్ని లౌకిక గణతంత్ర ప్రజాస్వామిక దేశంగా ఆయన రాజ్యాంగాన్ని రూపొందించారని అన్ని ప్రాంతాలను అన్ని మతాలను అన్ని కులాలను అన్ని భాషలను గౌరవించే విధంగా దేశంలోని అన్ని రకాల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా హక్కులను కల్పించిన మహనీయుడని దాదాసాహెబ్ భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని ఆయన పేర్కొన్నారు.సమావేశ అనంతరం ముస్లిం మైనార్టీ



నాయకులు అందరూ కలిసి రాజంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం సాధిద్దాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ హనీఫ్. బాబా. కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభోత్సవం..




**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ప్రోబషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మాధవి విచ్చేశారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర చిత్ర పటానికి పూలమాల వేసి మరియు అగ్ని ప్రమాదంలో చనిపోయినా సిబ్బంది కి నివాళులు అర్పించడమైనది. తరువాత అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పించే కరపత్రాలు గోడ పత్రాలు ను ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ అగ్నిమాపక సేవలు కొనియాడదగినవని, వారు అగ్నిప్రమాదాలే కాకరోడ్డుప్రమాదాలు,వరదలు వచ్చి నప్పుడు రక్షణ, సహాయక చర్యలు, ఇలా అన్ని రకాల రక్షణ మరియు సహాయక చర్యలలో సమర్ధవంత0గాపని చేస్తున్నారని, ముఖ్యంగా విజయవాడ వరదలనందు సిబ్బంది అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయనికొనియాడారు. అనంతరం ములకలచెరువుకేంద్రాధికారిమాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు పెట్రోలు బంకులు, పాఠశాలలు, అపార్ట్మెంట్స్, పరిశ్రమలు మొదలగు ప్రదేశాలలో అగ్నిప్రమాదాలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రాధికారి ఎం.నరసింహులుసిబ్బంది కృష్ణయ్య, గణేష్, అల్లాబక్షు, మల్లికార్జున, మనోజ్, రసూల్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో గిరిజన బాలికకు ఘన సన్మానం



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** అంబేద్కర్135 జయంతి సందర్భంగా ఫోర్డ్ కార్యాల యంలో ఐక్యవేది కన్వీనర్ నరసింహులు అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. మారుమూలగిరిజన తండాకు చెందిన బాలిక అనిత ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 913 మార్కులు సాధించింది. ఆ బాలికను తంబళ్లపల్లె కు చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ మున్నా ఘనంగా సత్కరించి అంబేద్కర్ ఆశయాలు నిలిపావు తల్లి అంటూ దీవించారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ సంస్థ ప్రతినిధులు రెడ్డమ్మ, అనిత, ఎస్టి గురుకుల ఉపాధ్యాయుడు వెంకట నారాయణ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఓరుగుంట నవీన్,అనిల్ మాతృమూర్తి పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరుమధ్యాహ్నం కొత్త కోడూరు నందు ఓరుగుంట నవీన్,అనిల్ మాతృమూర్తి పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులుకొరముట్ల శ్రీనివాసులు. అంతేకాకుండా ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ బూత్ లెవెల్ ఇంచార్జ్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, యువ నాయకులు గల్లా శ్రీను తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది.



## ప్రపంచ విజ్ఞాన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ విజ్ఞాన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు అన్నారు. సోమ వారం 134 అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలును నిర్వహించారు. ఈ సందర్భంగా కే శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా విభాగం అధ్యక్షులు యలగచర్ల శివ ప్రసాద్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ విజ్ఞాన మేధావి అంబేద్కర్ అని వారు కొనియాడారు. అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అన్నారు. దేశ స్వాతంత్ర అనంతరం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడని భారతావనికి రాజ్యాంగాన్ని అందించిన మార్గదర్శకుడు అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగాన్ని నేడు కొన్ని ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, నందాబాల రఘు, కొప్పుల శంకరయ్య, మైనార్టీ నాయకులు కోడూరు మస్తాన్ అన్వర్ భాష కరిముల్లా



ముజీబ్, బండారు మల్లికార్జున బూంపల్లి నాగరాజా తో పాటు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణం శంకర నేత్రాలయ హాస్పిటల్ మిషన్ ఫర్ విజన్ చెన్నై వారిచే కాకతీయ హై స్కూల్ నందు టీవీ9 రమేష్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరము జరిగినది 68 మంది కంటి పరీక్షలకు హాజరు కాగా వీరిలో 32 మంది ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు. వీరిని శంకర నేత్రాలయ చెన్నై కి తీసుకెళ్లి ఉచితముగా ఆపరేషన్ చేస్తారు. వీరికి ఉచిత భోజనం రవాణా సౌకర్యం హాస్పిటల్ వారే కలిగిస్తారు ఆపరేషన్ చేయించుకున్న వారికి వారం తర్వాత శిబిరం జరిగిన వద్దనే డాక్టర్లు వచ్చి పరీక్షలు నిర్వహిస్తారు.




## వాడ వాడల ఘనంగా డా బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు లోపల వాడవాడలా ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందలూరు బస్టాండ్ కూడలి లో అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి మరియు మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బ రాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ లో పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా మేడ విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర ఓటు హక్కు కల్పనలో భారత రాజ్యాంగాన్ని రచించిన ఘనత బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రజలకు వాక్ స్వాతంత్రాన్ని కల్పించిన నాయకుడని, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అవసరాలు గనుగుణంగా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అపర మేధావి అంబేద్కర్ అను కొనియాడారు. అలాగే బార్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేస్తూ ఆయన సమర్థించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, ఒక న్యాయవాదిగా, కేంద్రమంత్రిగా తన అందించిన మార్గాలను సేవలను భారతీయు లందరూ ఆచరించాలనీ అల్ప వర్గీయులు అభ్యున్నతికి రాజ్యాం గపరంగా అందరు పాటుపడాలని లాయర్లు ఉన్నారు. ఈ కార్యక్రమం లో మండలంలోని ప్రముఖులు, న్యాయవాదులు, ఉద్యోగస్తులు ,విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తన రచనలతో దేశ ప్రజలను జాగృతం చేసిన మహనీయుడు అంబేద్కర్

### – బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని మదనపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న బాబాసాహెబ్ విగ్రహాన్ని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహా రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగానికి కట్టుబడే మోదీ సర్కార్ దేశంలో పాలన సాగిస్తోందన్నారు.కాంగ్రెస్ తీరు జాతీయ స్థాయిలో ఎలా ఉందంటే చంపినోడే సంతాప సభ పెట్టినట్లుగా ఉందని తీవ్ర విమర్శలు చేశారు.అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్ అని,ఆయనపై కుట్ర చేసి రెండుసార్లు ఓడించిందే కాంగ్రెస్ అని మండిపడ్డారు.పార్లమెంటులో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకించిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. అనంతరం విజయ భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.ఒక్కపూట తింటూ ఉన్నత చదువు కోసం తన పదేళ్ల జీవితాన్ని బరోడా మహా రాజ్ వద్ద పణంగా పెట్టి చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియ జేసినమహోన్నతుడుఅంబేద్కర్ అని కొనియాడారు.బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు ఆకుల కృష్ణమూర్తి, ఎల్లంపల్లి ప్రశాంత్,బీజేపీ మైనార్టీ మోర్చా నాయకులు డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్



మాట్లాడుతూ అంబేద్కర్ భిక్షవల్లే తాను ప్రధాని కాగలిగానని మోడీ అన్నారంటే వారి గొప్పతనం ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వం బిజెపినేన న్నారు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచతీర్థాలను ఏర్పాటు చేసిందన్నారు.బీజేపీ క్రుషితోనే అంబేద్కర్‌కు భారతరత్న అవార్డుతో గౌరవించిందన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో శక్తివంతమైన సమాజంకోసంఅహర్నిశలుపాటుపడుతున్నప్రధాని మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.దళిత నేపధ్యం నుంచి వచ్చిన అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుపడుతూ భారత రాజకీయాల్లో ప్రముఖ స్థానాన్ని పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బర్నేపల్లి రవికుమార్,పూల నాగరాజు,కోరుముట్ల వెంకటేష్,భువనేశ్వరీ సత్య,కోసూరి భవాని, కొండయ్య,తరిగొండ వెంకటరమణారెడ్డి, శబరినాథ్,శంకర్ రెడ్డి,వెంకటేష్,గంధర్వ రెడ్డి,శ్రీకాంత్,రాజంపేట పార్లమెంట్ మహిళా మోర్చా నాయకురాలు బాలజ్యోతి మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగానికి ఊపిరిపోసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

### – జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రెడ్డి నిగారా సుల్తానా





**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ ఇంఛార్జ్ మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక గొల్లపల్లి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డి నిగారా సుల్తానా మరియు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండుపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నిగారా సుల్తానా మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త,రాజ్యాంగంలో పొందు పరిచినటువంటి అంశాల ను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.భారత రాజ్యాంగంలో సమా నత్వం,స్వేచ్ఛలకు పెద్దపీట వేస్తూ అనేక అంశాలను పొందు పరిచార న్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల18 రోజుల పాటు సుదీర్ఘకాలం అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, భారత దేశానికి ప్రతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. అనంతరంకొండుపల్లి ఆనంద్ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమర్థతను గుర్తించి భారతదేశ న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. అంబేద్కర్ రచనలు భారతీయుల్లో స్ఫూర్తిని నింపాయన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలోప్రతిఒక్కరునడవాలనిఆయనసూచించారు.ఈ కార్యక్రమ ంలోకాంగ్రెస్నాయకులుఎం.ఆది ఓబీసీ చైర్మన్,సింగం రామకృష్ణారెడ్డి, రాఘవేంద్ర యాదవ్,చెన్నారెడ్డి, పిల్లప్ప, కిట్టన్న, రాజశేఖర్,నాగేంద్ర ,శిరీష,అనిత,షర్మిల,శంకరమ్మ,షేక్ బాబా,రాజు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : న్యాయ కోవిదుడు,ఆర్థికవేత్త,రాజనీతిజ్ఞుడు,అంటరాని తనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బహుజన యువసేన (బీవైఎస్) రాష్ట్ర అధ్యక్షులు పునీత్ ఆధ్వర్యం లో ఘన నివాళులర్పించారు.స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద అన్నదాన కార్యక్రమా న్ని అంబేద్కరుపై తమ అభిమానా న్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ ఈ భారత దేశంలో అంటరాని తనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్పవ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ అంటే ఒక వ్యక్తి కాదు,ఒకశక్తి అని కొనియాడారు. భారత దేశం ప్రజల కోసం అంబేద్కర్ ఎన్నో త్యాగాలు చేశారని,వాటిలో ముఖ్యంగా పూర్వం కేవలం పెద్దభూస్వాములు విద్యావం తులకు మాత్రమే ఉన్న ఓటు హక్కును తన రక్తమాంసాలను పణంగా పెట్టి 18 సంవత్సరాల నిండిన ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు.అలాగే మహిళలకు పాఠశాల ప్రవేశాలు అందించి,మహిళలకు కూడా విద్యను అందించిన గొప్ప వ్యక్తి సూచించారు. కావున తన రక్తమాంసాలను పణంగా పెట్టి తెచ్చిన ఓటు హక్కును అమ్ముకోకుండా సవ్యంగా వినియోగించుకోవాలని,అలాగే యువత అందరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పునీత్ కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు శ్రీనివాసులు,శశి కుమార్,ఆది,జిలాని బాషా, వినయ్, బ్రహ్మ,ద్వారక, దేవేష్,హరి,మురళి, బాలకృష్ణ, కిషోర్,శశి,శివ,రాజేష్,మహేష్ పాల్గొన్నారు.

**వైకాపా ఆధ్వర్యంలో..**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : గొప్ప మేధస్సు,అద్భుత ఆలోచనలతో భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని మదనపల్లి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని గొల్లపల్లి వద్ద కౌన్సిలర్ కొండపల్లి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,మాజీ ఏపీఎండీసీ చైర్పర్సన్ గుండ్లూరి షమీమ్ అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డిలు హాజరయ్యారు.ఇందులో భాగంగా వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రచించే స్థాయికి ఎదిగిన డాక్టర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయ మన్నారు. అటువంటి మహనీయుడుని స్ఫూర్తిగా తీసుకొని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన అందించారన్నారు.బడుగు,బలహీన వర్గాలకు రాజకీయంగా అధిక ప్రాధాన్యతనిచ్చి నిజమైన అంబేద్కర్ వాదిగా నిలిచారని కొనియాడారు.అపర మేధావి,బహుముఖ ప్రజ్ఞాశాలి,రచయితగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశ ప్రజలలో చెరగని ముద్రవేశారన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి బీరంగి రేవతి,వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు వెలుగు చంద్ర,కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్,రజిని నరేంద్ర,ఆంజనేయులు, కో-ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు,మాజీ సైనికులు చిపిల్లి మల్లికార్జున రెడ్డి,బండపల్లి వెంకటరమణ, చరణ్ పాల్గొన్నారు.

**కలికిరిలో....**

కలికిరి మేజర్ న్యూస్: డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుక లను మండలంలో



కుల, మతాలు, పార్టీలక తీతంగా ఘనంగా నిర్వ హించారు. టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ ఆధ్వర్యం లో అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకుడు సోమశేఖర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు. మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి, రాజ్యాంగాన్ని రచించి దేశానికి, వెనుకబడిన కులాల వారికిసేవలను అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్,



ముస్తఫా హజరత్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాల మహానాడు ఆధ్వర్యంలో...**

కలికిరి మేజర్ న్యూస్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరిం చుకుని జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు, మరియు మాల మహానాడు అధికార ప్రతినిధి వి. హరి ఆధ్వర్యంలోకలికిరి క్రాస్ రోడ్ నందు పెద్ద ఎత్తున బాణ సంచాలు పేల్చి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సృష్టికర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడని చెప్పారు. నేను నా దేశం ఈ రెండింటి లో నా దేశమే నాకు ముఖ్యం అంటూ అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం!కృషి చేద్దాం!అని ఆయన పిలుపునిచ్చారు. సమ సమాజ స్థాపకుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత, రూపకర్త అని, ఆ మహనీయుని ఎనలేని దేశ సేవను ఈ సృష్టి ఉన్నంతవరకు ఆ మహనుభావుడిని కొనియాడక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో "రాష్ట్ర మహేశ్వర జంగం సేవా సంఘం"అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున మరియు శివయోగి జగన్నాథ్ కుమార్,కలికిరి మండల మాల మహానాడు అధ్యక్షుడు వి.భాను ప్రకాష్ మర్రికుంటపల్లె సహదేవ,రామకృష్ణ, గిరి, సహదేవ, గోవిందు, శ్రీనివాసులు, గంగాధర, సందీప్, శేఖర, అర్జున, అక్బర్, జి.కిరణ్, అనిల్, ధనయ్య, గోపమ్మ,మధు, గోపి, రెహమాన్,నాగరాజ, సతీష్, కళ్యాణ్, విజయ్, పి.గిరి, తదితరులు పాల్గొన్నారు.

**మదనపల్లె రూరల్‌లో....**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అణగారిన



వర్గాల ఆత్మబంధువు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కురవంక సర్పంచ్ పసుపు లేటి చలపతి కితాబునిచ్చారు. సోమవారం కురవంక సచివాలయం నందు సిబ్బందితో కలిసి అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ఎన్నో కష్టాలు, అవమానాలను ఎదుర్కొని పట్టుదల,ధైర్యంతో ఉన్నత విద్యాభ్యాసం చేసిన అనంతరం భారత రాజ్యాంగం నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించిన అంబేద్కర్ జీవితం నేటి యువత,రాజకీయ నాయకులకు స్ఫూర్తిదా యకమని కొనియాడారు. అదేవిధంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి,వారి హక్కుల సాధన కోసం అలుపెరుగని కృషి చేశారన్నారు.అదేవిధంగా తన అద్భుత రచనలతో భారతదేశ ప్రజల్లో చైతన్యం నింపారన్నారు.అటువంటి మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గొంగడి కృష్ణమూర్తి,నాగరాజు,పంచాయతీ కార్యదర్శి షబానా,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాభినందనలు

**-ఎస్వి జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ శ్రీనివాసులు**



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి జయ కేతనం ఎగరవేసిన రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్ వి జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్ వి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీ నివాసులు హార్థిక శు భాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినీ, విద్యార్థులకు భద్రత, భరోసా, క్రమశిక్షణ, ఉజ్వల భవిష్యత్తు కోసం గత 31 సంవత్సరాలుగా ఎస్ వి జూనియర్ కళాశాల కొనసాగుతుందని, ఇదే కళాశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఐఏఎస్ అధికారులుగా మరియు ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తూ కళాశాల యొక్క ఔన్నత్యాన్ని చాటారని గర్వంగా చెబుతున్నానని, వీరి భవిష్యత్తుకు పునాదులు వేసిన మా అధ్యాపకులకు అలాగే విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. యస్ ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ప్రోత్సహించిన విద్యార్థినీ ,విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపకుల బృందానికి, శ్రేయోభిలాషులకు, వివిధ పాఠశాల యాజమాన్యాలకు, హెడ్మాస్టర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని,విద్యార్థులకు ఈయనతో పాటు అధ్యాపక బృందం డైరెక్టర్ శ్రీమతి వసుంధర,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఇన్చార్జి బందారు మల్లికార్జున,వైస్ ప్రిన్సిపల్ పుల్లారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పుల్లారావు,కంప్యూటర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం రెడ్డి, మ్యాథ్స్ లెక్చరర్ జయప్రకాశ్ అభినందనలు తెలియజేశారు.

# సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ విద్యార్థినుల విజయభేరి








సిద్ధవటం మేజర్ న్యూస్: సిద్ధవటం లోని ఎగువపేట జిల్లాపరిషత్ హై స్కూల్ ప్లస్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు కనివిని ఎరుగని రీతిలో.కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలకు ధీటుగా విజయకేతనాన్ని ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఎంపీసీ గ్రూపులో ఎస్ జాస్మిన్ 1000 మార్కులకు గాను 814 మార్కులు సాధించి చక్కని ప్రతిభ కనబరిచింది. బైపిసి నందు పి.అయేషా ఖనం 1000 మార్కులకు గాను 752 మార్కులు సాధించి, తన సత్తా చాటింది. ఉత్తమ ఫలితాలను సాధించి అందరూ గర్వపడేలా చేసిన సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ విద్యార్థినులు. వరుసగా బైపిసి విభాగం నందు పి. భావన 708 మార్కులు ,జె.జస్వంతి 622,పి. శివకుమారి 560,యం. పవిత్ర 538 మార్కులు ఎంపీసీ విభాగంలో ఎస్.గంగాదేవి 550 మార్కులు, సాధించి విద్యార్థినులు హై స్కూల్ ప్లస్ కాలేజీ పేరు నిలబెట్టారు. ఒత్తిడి లేని విద్యతో అధ్యాపకుల ప్రోత్సాహంతో, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీరాములు, మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు

# మల్లయ్య కొండ మహా శివునికి గోదానం

తంబళ్లపల్లె మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండలోవెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి గోపి దిన్ని పంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దేరంగుల చంద్ర కుటుంబ సభ్యులు ఆవు దూడను గోదానం చేశారు. ఈ సందర్భంగా గోవులకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఆలయ ఈవో ముని రాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్టాలకు అప్పగించారు. గోదానం చేసిన చంద్ర కుటుంబ సభ్యులకు ఆలయ ఈవో తో పాటు అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపి దిన్నె మాజీ సర్పంచ్ ఉత్తమరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, టిడిపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# గౌని తిమ్మయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

చిన్నమండెం మేజర్ న్యూస్: సోమవారం రాయచోటి నియోజ కవర్గం చిన్నమండెం మండలం చాకిబండ గ్రామం కురవపల్లెలో తెలుగుదేశం నాయ



కుడు గౌని తిమ్మయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.